# పందుల పెంపకం దారుల సహకార సంఘం లిమిటెడ్

(బైలాలు)

సంఘం పేరు :

చిరునామా : ------------------------------------------

------------------------------------------

రిజిష్ట్రేషన్ నంబరు మరియు తేది :

సంఘం పని ప్రారంభించిన తేది :

అనుబంధింపబడిన సంఘాలు : --------------------------తేది.-------------

--------------------------తేది-------------

--------------------------తేది-------------

సంఘ వ్యాపార విస్తీర్ణము

1)----------------------------------------

2)----------------------------------------

3)----------------------------------------

4)----------------------------------------

5)----------------------------------------

# పందుల పెంపకందారుల సహకార సంఘం లిమిటెడ్
## బైలాలు (ఉప నిబంధనావళి)

1. సంఘం పేరు మరియు చిరునామా

ఈ సంఘం------------------------- పందుల పెంపకందారుల సహకార సంఘం లిమిటెడ్ అనే పేరుతో తెలంగాణా రాష్ట్ర సహకార సంఘాల చట్టం, 1964 ను అనుసరించి తేది----------న రిజిష్టర్ నెంబర్------------------ తో రిజిష్టరు చేయబడినది. దీని చిరునామా ప్రస్తుతం ఈ క్రింది విధంగా ఉన్నది.

గ్రామము :

పోస్ట్ :

మండలం :

జిల్లా :

పిన్‌కోడ్ :

తెలంగాణా రాష్ట్రం

(సంఘం పేరులో గాని, చిరునామాలో గాని ఏదేని మార్పు సంభవించిన ఎడల ఆ విషయాన్ని తెలంగాణా రాష్ట్ర సహకార సంఘాల రిజిష్ట్రార్ వారికి లేదా వారిచేఅధికారమివ్వబడిన / ఆమోదింపబడిన సంబంధిత అధికారికి 30 రోజులలోగా తెలియపరచవలెను. మార్పుకు సబంధించి విరివిగా ప్రచారం చేయవలెను. సంఘంపేరు, చిరునామా, రిజిష్టర్ నెంబర్‌తో కూడిన బోర్డును సంఘ కార్యాలయం ముందు స్పష్టంగా కనబడునట్లు ఏర్పాటు చేయవలెను)

2) వ్యాపార విస్తీర్ణం : ఈ సంఘం యొక్క వ్యాపారం లేదా కార్యకలాపాలు దిగువ సంబంధించి మండలమునకు పరిమితమై ఉండును. (—— మండలము)

**2ఎ. సహకార సూత్రములు:** 1. కొంత మంది వ్యక్తులు తమ ఉమ్మడి ఆర్థిక సామాజిక, సాంస్కృతిక అవసరాలను, ఆశ్రయాలను ఉమ్మడి యాజమాన్యంతో మరియు ప్రజాస్వామ్య నియంత్రణ కలిగిన సంస్థ ద్వారా నెరవేర్చుకునే నిమిత్తం స్వచ్ఛంధంగా కలిసి ఏర్పరచుకున్నదే సహకార సంఘం అని పిలువ బడుతుంది.

**2. ప్రధాన సహకార సూత్రాలు ఏమనగా**

ఎ) స్వేచ్ఛాపూర్వక మరియు సార్వజనిక సభ్యత్వం : సహకార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు. వీటి సేవలను వినియోగించుకోవాలనుకునే వారు మరియు సభ్యత్వ బాధ్యతలను నిర్వహించడానికి ఇష్టపడిన వారంతా లింగ, సాంఘిక, జాతి, రాజకీయ, మతాలకు అతీతంగా సభ్యత్వం పొందగలరు.

బి) సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణ: సంఘ విధానాల రూపకల్పనలో మరియు నిర్ణయాలు చేయడంలో చురుకుగా పాల్గొనే సంఘ సభ్యులచే, నియంత్రించబడే ప్రజాస్వామ్య సంస్థలు, సహకారసంఘాలు. ఎన్నికైన స్త్రీ, పురుషప్రతినిధులు, సభ్యులకు జవాబుదారి వహించవలసి ఉండును.

సి) సభ్యుల ఆర్థిక భాగస్వామ్యము: సంఘ మూలధనం సభ్యులచే సమకూర్చబడి, ప్రజాస్వామ్యబద్దంగా నియంత్రించ బడుతుంది.

డి) స్వతంత్ర ప్రతిపత్తి మరియు స్వేచ్ఛ: సహకార సంఘాల సభ్యులచే నియంత్రించబడే స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన, స్వయం సహాయక సంస్థలు

ఇ) విద్య, శిక్షణ మరియు సమాచారం : సహకార సంఘాలు తమ సభ్యులకు, ఎన్నికైన ప్రతినిధులు, మేనేజర్లు ఉద్యోగులకు సంఘాభ్యున్నతికి సమర్ధవంతంగా సేవలందించేలా విద్య, శిక్షణ, సమాచారం అందచేస్తాయి.

ఎఫ్) సహకార సంఘాల మధ్య సహకారం : సహకార సంఘాలు స్థానిక, జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలలో కలిసి పనిచేస్తూ తమ సభ్యులకు అత్యంత సమర్ధవంతంగా సేవలందించడంతోపాటు, సహకారోద్యమాన్ని బలోపేతం చేస్తాయి.

జి) సమాజ శ్రేయస్సు: సహకార సంఘాలు తమ సభ్యులు ఆమోదించిన విధానాల ద్వారా తమతమ సమాజాల నిరంతరాభివృద్ధికి కృషి చేస్తాయి.

**విలువలు:** సహకార సంఘాలు స్వయం సహాయం, స్వయం బాధ్యత, ప్రజాస్వామ్యం, సమానత్వం, సమత్వం, ఏకత్వంఅనే విలువలపై ఆధారపడి పనిచేస్తాయి.

సహకారోద్యమ నిర్మాతల మార్గదర్శకంగా నైతిక విలువలైన నిజాయితీ, పారదర్శకత్వం, సామాజిక బాధ్యత, ఇతరుల గురించి శ్రద్ధ తీసుకోవడం లాంటి వాటిని సహకార సంఘాల సభ్యులు విశ్వసిస్తారు.

**2బి. నిర్వచనములు:** ఈ బైలాలలో ప్రయోగింపబడిన దిగువ సూచించిన పదములకు అర్థం దిగువ సూచించిన విధంగా భావించుకోవాలి.

ఎ) చట్టం అనగా తెలంగాణా సహకార సంఘాల చట్టం, 1964 (7వచట్టం)

బి) నియమములు అనగా తెలంగాణా సహకార సంఘాల నియమాలు, 1964

సి) బైలాలు (ఉపనింబధనావళి) అనగా ఈ సంఘం యొక్క బైలాలు

డి) రిజిష్ట్రార్ అనగా తెలంగాణా సహకార సంఘముల రిజిష్ట్రార్ లేదా రిజిష్ట్రార్ యొక్క అధికారములు అప్పగింపబడిన ఇతర అధికారి

ఇ) రాష్ట్ర ప్రభుత్వం అనగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం

ఎఫ్) ఈ బైలాలలో నిర్వచించబడక పోయినప్పటికీ, ఉపయోగింపబడిన పదములకు తెలంగాణా సహకార సంఘాల చట్టం. 1964 మరియు తెలంగాణా సహకార సంఘాల నియమములు, 1964లో ఏ అర్థం ఇవ్వబడినదో అదే అర్థమును ఇక్కడ కూడా చెప్పుకోవలెను.